మానసిక ఆరోగ్యం ముఖ్యం

కొండాపూర్ : ఉరుకులు పరుగుల జీవనంలో మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యమని టీ-హబ్ మాజీ సీఈఓ, ఎకో సిస్టమ్ బిల్డర్, ఆంత్రప్రెన్యూర్ మహంకాళి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన కొండాపూర్‌లోని మానసిక రుగ్మతల నివారణ కేంద్రం 'అవిక మైండ్‌హబ్'ను ప్రారంభించారు. టెక్‌బేస్డ్ కంపెనీ అవికా.. తన సేవలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇకిగై క్లినిక్‌లో మొదటి ఫిజికల్ థెరపీ సెంటర్ (అవిక మైండ్ హబ్)ని ప్రారంభించుకోవడం గొప్ప విషయమన్నారు. ఇమ్మెరిసివ్ టెక్నాలజీని (వీఆర్) ఉపయోగించి, నిపుణులు సూచించిన విధానాలతో చికిత్స అందించడం రోగులకు కొత్త అనుభూతి ఇస్తుందన్నారు. ఇకిగై పేషెంట్స్‌తో పాటు ఇతరులకు సేవలు అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. టెక్నాలజీ ఆధారిత క్లినిక్‌ను తీసుకురావడం మానసికచికిత్సల్లో ఓ విప్లవంగా అభివర్ణించారు. కార్యక్రమంలో ఇకిగై క్లినిక్స్ డైరెక్టర్స్ డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ మణికాంత్, అవిక సహ వ్యవస్థాపకురాలు శిరీష పెయ్యేటి పాల్గొన్నారు.

గంజాయి విక్రేత అరెస్ట్

దుండిగల్ : సూరారం పీఎస్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జీడిమెట్ల బస్‌డిపో సమీపంలోని నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం పరిసర ప్రాంతాల్లో ఓ వ్యక్తి గంజాయి అమ్ముతున్నట్లు సోమవారం రాత్రి పోలీసులకు సమాచారం అందింది. పెట్రోలింగ్ లో ఉన్న పోలీసులు అక్కడకు చేరుకోగా విక్రయదారుడు పారిపోయేందుకు యత్నించాడు. పోలీసులు అతడిని పట్టుకొని విచారించగా చింతల్‌లోని హెచ్ఎంటీ రోడ్, డ్రైవర్ శంభు ప్రవీణ్ కుమార్‌గా తేలింది. అతడి వద్ద నుంచి రూ.15 వేలు విలువచేసే 260 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు మంగళవారం అతడిని రిమాండ్‌కు తరలించారు.

కళాశాల నిర్మాణానికి స్థలం కేటాయించాలి



అసెంబ్లీలో మాట్లాడుతున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

గాయత్రి నగర్ సంక్షేమ సంఘం సభ్యులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కుత్బుల్లాపూర్, మార్చి 25: కుత్బుల్లాపూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. తెలంగాణ బడ్జెట్ 2025 -26 సమావేశాల్లో భాగంగా మంగళవారం కుత్బుల్లాపూర్‌లో డిగ్రీ కళాశాలకు స్థల కేటాయింపు, నిర్మాణ విషయంపై ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2023వలో నాటి సీఎం కేసీఆర్ కుత్బుల్లాపూర్‌లో డిగ్రీ కళాశాలను మంజూరు చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ స్థలం కేటాయించకపోవడంతో బహదూర్‌పల్లి లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్థలంలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశారన్నారు. ఇటు డిగ్రీ విద్యార్థులు, ఇంటర్ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని సభ దృష్టికి తీసుకొచ్చారు.

ప్రభుత్వం హెచ్ఎండీఏ పరిధిలోని 110 ఎకరాలలోని హెచ్ఎంటీ స్థలంలో ఐదెకరాలు కేటాయించినట్లయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు, సీఎస్ఆర్ ఫండ్స్‌లలో వేటినైన వినియోగించుకొని కళాశాల నిర్మాణాన్ని చేపట్టవచ్చని, ఈ కళాశా ల ఏర్పాటుతోనైనా విద్యార్థులకు న్యాయం చే సిన వారమవుతామన్నారు. వెంటనే ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

గాయత్రి నగర్ అభివృద్ధికి కృషి

అల్లాపూర్, మార్చి 25: గాయత్రి నగర్ కాలనీ అభివృద్ధికి పూర్తిస్థాయిలో తన సహాయ సహకారం అందిస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. గాయత్రి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వి. కృష్ణారావు, తో పాటు నూతన కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం చంద్ర గార్డెన్స్‌లో కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబిహ బేగం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

చైర్మన్‌గా జైని లక్ష్మణ్ గుప్తా, వైస్ చైర్మన్‌గా కాశీనాథ్ చారి, అధ్యక్షుడిగా కృష్ణారావు, ఉపాధ్యక్షుడిగా ప్రేమ్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణాచారి, కార్యదర్శిగా విష్ణువర్ధన్ రెడ్డి, కోశాధికారిగా శ్రీలత ప్రమాణ స్వీకారం చేశారు నూతన అధ్యక్షుడు కృష్ణారావు మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేద్దామన్నారు.

అభివృద్ధికి తోడ్పాటు అందించండి

దుండిగల్, : సకాలంలో ఆస్తిపన్ను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ మున్సిపాలిటి పరిధిలోని ఆస్తిపన్ను వసూలు పనితీరును పరిశీలించినారు. పెండింగ్ బకాయిలు ఉన్న వారి వద్దకు వెళ్లి, పన్ను చెల్లించాలని సూచించినారు. అలా చెల్లించలేని ఎడల మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ అసెస్మెంట్, అండర్ అసెస్మెంట్ ప్రాపర్టీ ఏమన్నా ఉంటే గుర్తించి టాక్స్ విధించాలని రెవెన్యూ సిబ్బందికి, బిల్ కలెక్టర్లకు సూచించారు. గృహ యజమాను దారులందరూ ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అదేవిధంగా వ్యాపార సముదాయాలైన కిరాణా షాపులు, హోటల్స్, రెస్టారెంట్లు లకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో, మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, మేనేజర్ బి.లక్ష్మయ్య, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

రెవెన్యూ సిబ్బంది, బిల్ కలెక్టర్లతో సమావేశమైన కమిషనర్ వెంకటేశ్వర నాయక్

క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలి



క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో వైస్ చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 25 : విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ టి.కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం జేఎన్టీయూహెచ్ వర్సిటీలో వైస్ చాన్స్‌లర్ ట్రోఫీ.. అంతర్ కళాశాల క్రీడా పోటీలను వీసీ కిషన్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పేరును సంపాదించాలన్నారు. పోటీల్లో పాల్గొన్నప్పుడే క్రీడాకారుడి ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. గెలుపు ఓటములను సహజమని, క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి ఎన్. ఎస్. దిలీప్, సీనియర్ ప్రొఫెసర్ బాలు, జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ట్రెజరర్ బి కైలాస్ యాదవ్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్, రాష్ట్ర జూడో అసోసియేషన్ కార్యదర్శి డి. సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 25 : సీసీ రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం హైదర్‌నగర్ డివిజన్ జలవాయువిహార్ లో రూ. 48 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలు, బస్తీల్లో దెబ్బతిన్న రోడ్లను బాగు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 25 : కూకట్‌పల్లిలోని పలు కాలనీల్లోలో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని సీపీఎం కూకట్‌పల్లి మండల నాయకులు శంకర్, కృష్ణనాయక్ కోరారు. మంగళవారం ఆల్విన్ కాలనీ విద్యుత్ కార్యాలయంలో ఏఈకి వినతిపత్రం అందజేశారు. హనుమాన్ నగర్, వీరభద్ర కాలనీ, ప్రగతి నగర్, రామకృష్ణ నగర్, పాపిరెడ్డి కాలనీల్లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ధర్మారావు, పోలయ్య, కృష్ణారావు, లక్ష్మీనారాయణ, డి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా స్విమ్మింగ్‌పూల్ నిర్మాణం



నిజాంపేటలోని సిరివ్యాలీ గేటెడ్ కమ్యూనిటీ పక్కన అనుమతులు లేకుండా నిర్మిస్తున్న కమర్షియల్ స్విమ్మింగ్‌పూల్ ఇదే

దుండిగల్ : మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అనుమతులు లేకుండానే ఓ వ్యక్తి ఏకంగా కమర్షియల్ స్విమ్మింగ్ పూల్ నిర్మిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. నివాసాల మధ్య కావడంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కిందిస్థాయి సిబ్బంది చలువతోనే పనులు జరుగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే.. 30 వ డివిజన్, సిరివ్యాలి గేటెడ్ కమ్యూనిటీ గేటు పక్కనే ఓ వ్యక్తి పక్షం రోజులుగా కమర్షియల్ స్విమ్మింగ్‌పూల్‌ను నిర్మిస్తున్నారు. కిందిస్థాయి టౌన్ ప్లానింగ్ సిబ్బంది చేతివాటం కారణంగానే ఇటువంటివి జరుగుతున్నాయని ప్రచారం జరుగుతున్నది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై కమిషనర్ సాబేర్ ఆలీని వివరణ కోరగా.. స్విమ్మింగ్‌పూల్ నిర్మాణానికి సంబంధించి అనుమతు లు ఏమీ తాము ఇవ్వలేదన్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఇద్దరిని బైండోవర్ చేసిన డీసీపీ

కుత్బుల్లాపూర్ : నూతనంగా అమల్లోకి వచ్చిన రక్షణచట్టాల ఫలితంగా మేడ్చల్ జోన్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి మొదటిసారిగా మెజిస్ట్రేట్ అధికారాన్ని ఉపయోగించుకున్నారు. మంగళవారం పేట్ బషీరాబాద్ లోని డీసీపీ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెజిస్ట్రేట్ హాల్‌లో ఇద్దరు నేరస్తులకు ఏడాది పాటు బైండోవర్ విధించారు. దుండిగల్, అల్వాల్‌కు ఇద్దరు నేరస్తులు తమ ప్రవర్తన మార్చుకునేందుకు బైండోవర్ చేశారు.

126 మొబైల్స్ అందజేత

జీడిమెట్ల : సైబరాబాద్ బాలానగర్ జోన్ డీసీపీ పరిధిలో దొంగలించిన, పోగొట్టుకున్న 126 మంది బాధితుల ఫోన్లను 30 రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో రికవరీ చేసి రూ. 28 లక్షల విలువగల ఫోన్లను పోలీసులు చేజిక్కించుకున్నారు. మంగళవారం బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్ నేతృత్వంలో బాధితులకు సెల్ ఫోన్లను అందజేశారు. కార్యక్రమంలో ఆయా పోలీస్ స్టేషన్ల సీఐలు, డీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



బాలానగర్ : రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం మతసామరస్యానికి ప్రతీక అని ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. షేర్ గల్లీలో అల్తాఫ్ రాజా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, సయ్య ఎజాజ్, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్‌రావు, మిరాజ్, సర్వర్ ఉమర్, సలీం, ఇలియాస్, సద్దాం షర్ఫు షకీల్, అశోక్, చందు యాదవ్ పాల్గొన్నారు.

దుండిగల్ : జీడిమెట్ల పీఎస్‌కు చెందిన పెట్రోలింగ్‌వ్యాన్‌లో మంగళవారం రాత్రి మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన పోలీసులు బానెట్‌ను ఓపెన్ చేసి నీళ్లతో మంటలు ఆర్పివేశారు. టీఎస్ 09, టీఏ 5078 మంగళవారం రాత్రి 9:30 గంటల ప్రాంతంలో గాజులరామారం వైపు నుంచి జీడిమెట్ల పీఎస్ వైపు వెళ్తుండగా మార్గమధ్యం సీఎంఆర్ స్కూల్ వద్ద ఇంజన్ నుంచి మంటలు, పొగలు వెలువడ్డాయి. ఇంజన్ అధిక వేడి కావడంతోగాని, షార్ట్ సర్క్యూట్ వల్ల కానీ ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

వేర్వేరు చోట్ల మూగ బాలుడితో సహా

మరో ఇద్దరు అదృశ్యం

దుండిగల్, మార్చి 25: సూరారం పీఎస్ పరిధిలోపరిధిలో వేర్వేరు చోట్ల మూగ బాలుడి సహా మరో ఇద్దరు అదృశ్యమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, సుభాష్‌నగర్ డివిజన్, సూరారం కాలనీ లోని రాజీవ్ గృహకల్ప సముదాయంలో ఉంటున్న కొలాటి గోపాలకృష్ణ తండ్రి సోమరాజు మంగళవారం ఉదయం ఇంట్లో చెప్పకుండా వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికిన ఆచూకీ లభించలేదు. దాంతో సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

మరోచోట కూలీ..

సూరారం కాలనీలోని కృషి కాలనీకి చెందిన ఆకుదారి జనార్దన్ , విజయ దంపతులు. కూలి పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారు. సోమవారం ఉదయం 9:30 గంటల ప్రాంతంలో బయటకు వెళ్లిన అతడు పొద్దుపోతున్న ఇంటికి చేరుకోలేదు. ఆందోళనకు గురైన భార్య విజయ, అతడి సెల్‌కు ఫోన్ చేసినా స్విచ్‌ఆఫ్ రావడంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. సూరారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాయిబాబా నగర్‌లో మూగ బాలుడు..

సూరారం కాలనీ, సాయిబాబా నగర్‌కు చెందిన శ్రీను జాదవ్ కుమారుడు చరణ్ అలియాస్ (ప్రేమ్) పుట్టుకతో మూగవాడు. సోమవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఇంటి ఎదుట ఆడుకుంటూ కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికారు. బంధువుల ఇండ్లల్లోనూ ఆరా తీశారు. ఫలితం లేకపోవడంతో మంగళవారం సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

కుటుంబ సభ్యులు మందలించడంతో..

మాదాపూర్ : ఓ వ్యక్తిని కుటుంబ సభ్యులు మందలించడంతో ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ ఘటన మియాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రేమ్ నగర్ పీ - బ్లాక్‌లో నివాసముంటున్న బానోతు శ్రీను కూలీ పనిచేస్తూ కుటుంబంతో ఉంటున్నాడు. 23న రాత్రి 7 గంటల సమయంలో పని ముగించుకొని మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. శ్రీను కూతురు, భార్య లలిత అతడిని మందలించారు. రాత్రి 11 గంటలకు సమయంలో బయటకు వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికారు. పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అతని ఎత్తు 5.1 అడుగులు, ఎరుపు శరీర ఛాయ, గుండ్రని ముఖం, నలుపు రంగు ప్యాంటు, గోధుమ రంగు ఫుల్ షర్ట్ ధరించి ఉన్నాడని, తెలుగు, హిందీ, లంబాడా మాట్లాడుతాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

పన్ను వసూలుపై స్పెషల్ డ్రైవ్..

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ పరిధిలో ఆస్తిపన్ను వసూళ్లపై జీహెచ్ఎంసీ అధికారులు దూకుడును పెంచారు. వార్షిక ఏడాది మరో వారం రోజుల్లో ముగుస్తున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు... లక్ష్యాన్ని సాధించే దిశగా కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే సర్కిల్ వారీగా మొండి బకాయిదారుల జాబితా సిద్ధం చేసిన అధికారులు.. బకాయి దారులను కలుస్తూ ఒత్తిడి పెంచుతున్నారు. చట్టం ప్రకారం రెడ్ నోటీసులను జారీ చేస్తున్నారు. ఇంటికి వెళ్లి కోరడం తరచుగా ఫోన్లో ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు. స్పందించని బకాయిదారుల ఆస్తులను జప్తు చేస్తున్నారు...

జంట సర్కిళ్ల టార్గెట్.. రూ. 207 కోట్లు

కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్ల పరిధిలో వసూళ్ల టార్గెట్‌ను రూ.207 కోట్లుగా నిర్ధారించగా రూ. 176 కోట్లు వసూలు అయ్యాయి. 31 కోట్లు బకాయిలు వసూలు చేయాల్సి ఉన్నది.. మూసాపేట సర్కిల్‌లో ఈ ఏడాది లక్ష్యం రూ.116 కోట్లు కాగా ఇప్పటికే రూ.91 కోట్లు వసూలు చేశారు. రూ.18 కోట్లు వసూలు చేయాల్సి ఉన్నది. కూకట్‌పల్లి సర్కిల్ లక్ష్యం రూ.91 కోట్లు కాగా రూ.78 కోట్లు వసూలు అయ్యాయి. రూ.13 కోట్లు చేయాల్సి ఉంది.

ఓటీఎస్ ను సద్వినియోగం చేసుకోండి

మొండి బకాయిదారులు ఓటిఎస్ ఆఫర్‌పై అవగాహన కల్పిస్తున్నాం. సర్కిళ్లల్లో మొండి బకాయిదారులకు నోటీసులు ఇస్తూ చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నాం. ఉన్నతాధికారులు ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకుంటాం. ఈనెల 31 లోపు పన్నులు చెల్లించి ఆఫర్ ను సద్వినియోగం చేసుకోవాలి.

- గంగాధర్, డీసీ, కూకట్‌పల్లి సర్కిల్

మూసాపేట సర్కిల్లో ఆస్తుపన్ను చెల్లించని కంపెనీని సీజ్ చేస్తున్న అధికారులు (ఫైల్)

సకాలంలో పన్నులు చెల్లించండి

సకాలంలో పన్ను చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్తులు కావాలని కోరుతున్నాం. ఉన్నతాధికారులు ఇచ్చిన లక్ష్యాన్ని సాధించే దిశగా కసరత్తు చేస్తున్నాం. బకాయిదారులకు నోటీసులు అందించి, స్పందించకుంటే ఆస్తులు సీజ్ చేస్తున్నాం.

- వంశీకృష్ణ, డీసీ, మూసాపేట్

ఇంటి తాళం బద్దలు కొట్టి చోరీ

చిందల వందరగా పడి ఉన్న వస్తువులు

దుండిగల్, మార్చి25: తాళం వేసి ఉన్న ఇంటిని టార్గెట్ చేసిన చోరుడు తెల్లవారుజామున ఇంట్లో చొరబడి అందిన కాడికి దోచుకెళ్లిన ఘటన సూరారం పీఎస్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక, బీదర్‌కు చెందిన సిద్ధప్ప కుటుంబసభ్యులతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధి, నేచర్ స్పేస్ వెంచర్ సమీపంలోని శ్రీరాంనగర్‌లో స్థిరపడ్డారు. ప్రైవేటు ఉద్యోగం చేస్తే సిద్ధప్ప శనివారం భార్య, మామతో కలిసి ఇంటికి తాళం వేసి బీదర్‌కు వెళ్లారు. గుర్తుతెలియని దుండగుడు ముఖానికి మాస్క్ ధరించి మంగళవారం తెల్లవారుజామున 2 గంటలకు సిద్ధప్ప ఇంటికి చేరుకుని స్క్రూ డ్రైవర్, ఇతర వస్తువులను వినియోగించి ప్రధాన ద్వారం తాళం బద్దలు కొట్టాడు. ఇంట్లోకి ప్రవేశించి బెడ్ రూం లోని బీరువా తాళాలు పగలగొట్టి అందులో దాచిన 2 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి వస్తువులు, రూ.50 నగదును అపహరించుకొని అరగంట లోపల పని ముగించుకుని వెళ్లిపోయాడు. ఇదంతా సీసీ కెమెరాలు రికార్డు అయింది. మంగళవారం మధ్యాహ్నం ఇంటికి చేరుకున్న సిద్ధప్ప కుటుంబ సభ్యులు తాళం బద్దలు కొట్టడాన్ని గమనించి ఆందోళనతో ఇంట్లోకి వెళ్లి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించారు. అనంతరం సూరారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల కాలంలో శ్రీరామ్ నగర్ పరిసర ప్రాంతాల్లో పోలీస్ పెట్రోలింగ్ సరిగ్గా లేదని, దాంతో దొంగతనాలు పెరిగాయని స్థానికుల వాపోతున్నారు.

ప్రభుత్వ భూమిలో వెలిసిన బేస్మెంట్లు

దుండిగల్ : కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి, సర్వేనం. 79 లోని 1000 గజాల భూమిని కొల్లగొట్టేందుకు మాస్టర్ ప్లాన్ వేశారు కొందరు భూ బకాసురులు. కోట్ల రూపాయల విలువ చేస్తే ప్రభుత్వ భూమిని ఆక్రమించే క్రమంలో పక్కనే ఉన్న ప్రైవేట్ సర్వే నంబర్లను వేసి దస్తావేజులు తయారు చేయడంతో పాటు ఏకంగా బేస్మెంట్లు నిర్మించారు. గతంలో ఇక్కడే నిర్మాణాలు మొదలుపెట్టగా రెవెన్యూ అధికారులు అడ్డుకుని వాటిని కూల్చివేశారు. మళ్లీ అదే స్థలంలో మంగళవారం తెల్లారేసరికి బేస్మెంట్లు కనిపించడంతో స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు ఘటన స్థలానికి చేరుకొని నిర్మాణ పనులను అడ్డుకున్నారు. సూరారం డివిజన్ పరిధిలోని మెట్కాని గూడ సమీపంలో జరుగుతున్న ఈ పనులను స్థానికులు కొందరు చేస్తున్నట్లు అధికార అధికారుల పరిశీలనలో వెలుగులోకి వచ్చింది. అది ప్రైవేట్ భూమ అంటూ రెవెన్యూ అధికారులను బురిడి కొట్టించేందుకు ప్రయత్నించినట్లు సమాచారం

నిర్మాణాలు చేపట్టిన స్థలం సర్వే నిర్వహించేంతవరకు ఎటువంటి పనులు చేపట్టకూడదని రెవెన్యూ అధికారులు నిర్మాణదారులకు సూచించారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో అక్రమార్కులకు ధార దత్తం చేస్తారా? కాపాడి భావితరాలకు ఉపయోగపడేలా తీర్చి దిద్దుతారా..? వేచి చూద్దాం మరి.

IN THE COURT THE HON'BLE JUDGE FAMILY COURT, HYDERABAD AT : HYDERABAD

F.C.O.P.No.1469 OF 2024

BETWEEN:
DASARI CHANDRA SEKHAR ...PETITIONER
AND
DASARI SUNITHA ... RESPONDENT

DASARI SUNITHA
W/o. D.Chandra Sekhar,
Aged about 32 Years, Occ: Employee,
R/o. H.No.2-64/113, Gulshan Nagar,
Gachibowli, Ranga Reddy District

PUBLIC NOTICE

The Petitioner herein had filed the above O.P. under the Indian Christian Marriage Act, 1872 against you seeking to grant Decree of Divorce by dissolving the Marriage Dated 27-06-2021 at MS & Co., Convention Hall, Near Hussain Shah Wali, Dargah, Gachibowli, Hyderabad. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above OP and the matter is posted to 09-05-2025 at 10.30 a.m. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

(BY ORDER OF THE COURT)

Sd/- Madhan Gopal, B.Bhaskar,
Advocates
Opp.Govt Primary School,
beside Kushaiguda Bus Stop,
Kushaiguda, Hyderabad.